ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 15-11-2025 సంపుటి : 1 సంచిక :149 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



మరోసారి బంగ్లాదేశ్

# మళ్లీ చెలరేగిన హింస..!!

- మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకుగానూ మాజీ ప్రధాని
- షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో నవంబర్ 17న తీర్పు వెలువడనుంది
- ఈ తీర్పు రానున్న సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయి.
- గత పరిణామాలను దృష్టిపెట్టుకొన్న ప్రభుత్వం రాజధాని నగరం ఢాకాలో భద్రత పెంచింది
- మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చుట్టూ సెక్యూరిటీ కట్టుదిట్టం
- హసీనా పార్టీ అవామీ లీగ్ ఢాకాలో లాక్‌డౌన్‌కు పిలుపునిచ్చింది
- పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు
- రాజధాని నగరంలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు

బంగ్లాదేశ్‌లో మరోసారి హింస చెలరేగింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకుగానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో నవంబర్ 17న తీర్పు వెలువడనుంది. ఈ తీర్పు రానున్న సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయి. గత పరిణామాలను దృష్టిపెట్టుకొన్న ప్రభుత్వం రాజధాని నగరం ఢాకాలో భద్రత పెంచింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చుట్టూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు. హసీనా పార్టీ అవామీ లీగ్ ఢాకాలో లాక్‌డౌన్‌కు పిలుపునిచ్చింది. దాంతో గురువారం పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు. రాజధాని నగరంలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేస్తున్నారు




## స్త్రీ శక్తి పథకానికి... నిధులు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

- ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన
- స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు
- రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల
- చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ
- ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది
- అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును
- ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది
- ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు
- నిధుల విడుదలపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు, కార్మిక
- పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు
- ఆర్టీసీ ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు

2 లో

**విజయవాడ:** ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల

# రూ.82వేల కోట్ల... పెట్టుబడి..!!

ఏపీ ప్రభుత్వంతో రెన్యూ పవర్ సంస్థ ఎంవోయూ

గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి

- ఇంధనరంగంలో రెన్యూ పవర్ సంస్థ రూ.82వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూలు కుదుర్చుకుంది
- ఈడీబీతో రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలను రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు కుదుర్చుకున్నారు
- గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ సంస్థ ముందుకొచ్చింది
- పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో పెట్టుబడులు
- తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి

**విశాఖపట్నం:** విశాఖ భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే ఏపీ ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఎంవోయూలు చేసుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఇందులో భాగంగా.. ఇంధనరంగంలో రెన్యూ పవర్ సంస్థ రూ.82వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈడీబీతో రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు



ఎంఓయూలను రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఇవి కాకుండా...గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ సంస్థ ముందుకొచ్చింది. పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నట్టు రెన్యూ పవర్ సంస్థ తెలిపింది. ఒప్పందంలో భాగంగా 6 GW PV ఇంగోట్-వేఫర్ ప్లాంట్, 2 GW పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 KTPA గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 GW హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రెన్యూ పవర్ అంగీకారం తెలిపింది.

# సీఎం చంద్రబాబుతో... తైవాన్ బృందం భేటీ..!!

- తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది
- పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూలంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నాం
- పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖకు వచ్చిన తైవాన్ బృందం సీఎంతో భేటీ

- వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నాం
- నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం
- తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ..
- ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానం
- ఇండో-తైవాన్ ఇండస్ట్రియల్ పార్కును కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్న తైవాన్
- అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు సిద్ధం

**విశాఖపట్నం:** తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూలంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖకు వచ్చిన తైవాన్ బృందం సీఎంతో భేటీ



అయింది. తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని బృందం చంద్రబాబును కలిసింది. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని తైవాన్ బృందానికి సీఎం తెలిపారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో-తైవాన్ ఇండస్ట్రియల్ పార్కును కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు సిద్ధమని సీఎంకు వెల్లడించింది.

# సామాన్యులతో వరుస భేటీలు.. జగన్ కీలక నిర్ణయం..!

- ఏపీలో వైసీపీ ఓటమి తర్వాత జగన్ మోహన్ రెడ్డి
- పార్టీ పునరుజ్జీవంపై దృష్టి
- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను, అనుబంధ విభాగాల అధ్యక్షులను
- నియమిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం
- కార్యకర్తలు, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను,
- అభిప్రాయాలను తెలుసుకుంటూ భరోసా
- ఇప్పుడు పూర్తి సమయం ప్రజలకు, కార్యకర్తలకు ఇస్తున్నారు
- వారికి పార్టీ పరంగా అండగా ఉంటామనే హామీలు ఇచ్చేస్తున్నారు

2 లో

ఏపీలో వైసీపీ ఓటమి తర్వాత జగన్ మోహన్ రెడ్డి పార్టీ పునరుజ్జీవంపై దృష్టి సారించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను, అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నారు. కార్యకర్తలు, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకుంటూ భరోసా ఇస్తున్నారు. ఇది పార్టీలో నూతనోత్సాహాన్ని నింపుతోంది.



# సామాన్యులతో వరుస భేటీలు.. జగన్ కీలక నిర్ణయం..

**ఏపీలో వైసీపీ ఓటమి తర్వాత జగన్ మోహన్ రెడ్డి పార్టీ పునరుజ్జీవంపై దృష్టి సారించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను, అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నారు. కార్యకర్తలు, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకుంటూ భరోసా ఇస్తున్నారు. ఇది పార్టీలో నూతనోత్సాహాన్ని నింపుతోంది.**

ఏపీలో వైసీపీ ఓటమి తరువాత పార్టీలో నెలకొన్న పరిణామాలను చక్కబెడుతున్న జగన్ మోహన్ రెడ్డి.. సమయం దొరికినప్పుడు ప్రజలతో మమేకం అవుతున్నారు. పార్టీ నేతలతో పాటు కార్యకర్తలతో కూడా భేటీఅవుతున్నారు. ఓటమి తర్వాత పార్టీలో నెలకొన్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై కార్యకర్తల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఓటమి తర్వాత పార్టీని ప్రక్షాళన చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే నియోజక వర్గాల ఇంచార్జీలను నియమించారు. క్షేత్ర స్థాయిలో పార్టీకి పునర్వైభవం వచ్చేలా వార్డు , గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాల వారిగా నూతన నియామకాలు చేపట్టారు. ఇక వాటితో పాటు పార్టీ అనుబంధ విభాగాలకు సైతం అధ్యక్షులను నియమించి ఆయా విభాగాల కమిటీలతో ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఇదిలా ఉంటే నిన్న మొన్నటి వరకు నాయకులతో భేటీలు సమావేశాలు నిర్వహించిన జగన్ .. ఇప్పుడు పూర్తి సమయం ప్రజలకు, కార్యకర్తలకు ఇస్తున్నారు. ముఖ్యంగా జగన్ తాడేపల్లిలో ఎన్ని రోజులు



ఉంటే అన్ని రోజులు ప్రజలతో కలిసి వారితో ప్రత్యేకంగా చర్చిస్తూ వారి విజ్ఞప్తులను, అభిప్రాయాలను, సలహాలను, సమస్యలను అడిగి తెలుసుకొంటున్నారు. వారికి పార్టీ పరంగా అండగా ఉంటామనే హామీలు ఇచ్చేస్తున్నారు. గత కొంత కాలంగా కార్యకర్తలతో జగన్ మోహన్ రెడ్డి సమావేశం కావడం లేదని కార్యకర్తలతో కలిసే అవకాశం ఇవ్వడం లేదననే విమర్శలు ఉన్నాయి. వీటికి చెక్ పెడుతూ ప్రభుత్వ బాధితులు ఎవరైనా ఉంటే వారిని పరమర్శిం చడంతో పాటు వారికి అవసరం అయితే పార్టీ పరంగా అండగా ఉంటాం అనే భరోసా ఇస్తున్నారు. మొత్తానికి జగన్ మోహన్ రెడ్డి ఇలా ప్రజలతో కలిసిపోవడంతో వైసీపీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది.

### వైరల్ హ్యాక్.. ఇంట్లో ఒక్క ఉల్లిపాయ ఉంటే చాలు..

# దోమలు చచ్చితీరుతాయి

శీతాకాలం ప్రారంభం కాగానే, దోమల బెడద విపరీతంగా పెరిగిపోతుంది. దోమ కాటు వల్ల వచ్చే దురద, నిద్రకు భంగం కలిగించడమే కాకుండా, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమా దాన్ని కూడా పెంచు తుంది. చాలా మంది ఈ దోమల నివారణకు హానికరమైన రసాయనాలు, కాయిల్స్ లేదా స్ప్రేలను వాడుతుంటారు. కానీ వాటి నుండి వచ్చే పొగ, ఆవిర్లు ఊపిరితిత్తులను ప్రభావితం చేసి, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అందుకే, మీ వంటగదిలో దొరికే కేవలం ఒక్క ఉల్లిపాయతో దోమలను తరిమే సురక్షితమైన, సహజమైన పద్ధతిని ఇక్కడ తెలుసుకుందాం.

మీ కుటుంబాన్ని, ముఖ్యంగా సున్నితమైన చర్మం, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న పిల్లలను రసాయన రహితంగా దోమల నుంచి రక్షించుకోవాలంటే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ సాంకేతికతను ప్రయత్నించవచ్చు. ఉల్లిపాయ, కర్పూరం, మిరియాలతో చేసే ఈ సహజ వికర్షకం దోమలను తక్షణమే తరిమికొడుతుందని నిపుణులు, నెటిజన్లు పేర్కొంటున్నారు.



పవర్ఫుల్ హ్యాక్.. క్షణాల్లో డెంగ్యూ దోమలకు గుడ్ బై

**కావలసినవి:** పెద్ద ఉల్లిపాయ: 1

కర్పూరం ముక్కలు: 2-3

నల్ల మిరియాలు: కొన్ని గింజలు

ఆవాల నూనె: కొద్దిగా

కాటన్ : 1

దీన్ని ఎలా చేయాలి?

ముందుగా పెద్ద ఉల్లిపాయ పైభాగాన్ని కత్తిరించండి. ఆ తర్వాత, ఉల్లిపాయ లోపలి భాగాన్ని చిన్న కత్తితో జాగ్రత్తగా కుట్టండి లేదా చెక్కండి. ఉల్లిపాయ లోపల కొంత బోలు భాగం ఏర్పడేలా చూసుకోవాలి. కర్పూరం మరియు నల్ల మిరియాల గింజలను మెత్తగా చూర్ణం చేసి, ఆ పొడిని ఉల్లిపాయ లోపల ఉంచండి. ఉల్లిపాయ బోలు భాగంలో ఆవాల నూనె పోసి, అందులో కాటన్ (దీపం వత్తిలా) ఉంచండి. ఆ కాటన్ వత్తిని వెలిగించండి. ఈ దీపం దోమలను తరిమికొట్టడానికి అద్భుతంగా పనిచేస్తుంది. దీపం వెలిగించిన ఒకటి లేదా రెండు నిమిషాల్లో, దోమలు కింద పడిపోవడం లేదా త్వరగా ఇంటి నుండి పారిపోవడం మీరు గమనిస్తారు.

**ఇది ఎలా పనిచేస్తుంది?...** ఉల్లిపాయ బలమైన, ఘాటైన వాసన, కర్పూరం నల్ల మిరియాల తీవ్రమైన వాసనతో కలిసినప్పుడు, అది శక్తివంతమైన సహజ వికర్షకంగా పనిచేస్తుంది. దోమలు ఈ వాసనను సాధారణంగా తట్టుకోలేవు. ఈ సులభమైన, సరసమైన పర్యావరణ అనుకూలమైన పరిష్కారం ద్వారా మీరు రసాయన వికర్షకాలపై డబ్బును కూడా ఆదా చేసుకోవచ్చు.

## జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు.. 10 రౌండ్లలో కౌంటింగ్: ఆర్వో కర్ణన్

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశాం. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తాం. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాం"అని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### స్త్రీ శక్తి పథకానికి నిధులు...

## మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

**(మొదటిపేజి తరువాయి)** అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల విడుదలపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు, కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

### సంపన్నుల సరదా..

## రూ.కోట్లు ఇచ్చి మనుషుల వేట..

యుద్ధంతో అల్లాడుతోన్న ప్రజలపై కనికరం చూపాల్సింది పోయి.. అరాచకానికి పాల్పడ్డారు కొందరు సంపన్నులు. సరదా కోసం భారీగా సొమ్ములు వెచ్చించి మరీ అమాయక పౌరులను వేటాడి చంపారు. దాదాపు మూడు దశాబ్దాల కిందట బోస్నియాలో చోటుచేసుకున్న ఈ



నరమేధం తాజాగా బయటపడింది. దీంతో ఆ సంపన్నులపై ఇటలీ దర్యాప్తు చేపట్టింది. 1992-95 మధ్య బోస్నియాలో జరిగిన యుద్ధం.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా చరిత్రలోనే అత్యంత హింసాత్మక సాయుధ ఘర్షణగా నిలిచింది. 1992 ఆరంభంలో బోస్నియా-హర్జెగోవినాను గణతంత్ర ప్రాంతంగా అంతర్జాతీయ సమాజం గుర్తించింది. దీన్ని వ్యతిరేకించిన 'బోస్నియా సెర్బ్స్' తమ దళాలతో కలిసి బోస్నియా రాజధాని సరాజెవో నగరాన్ని ఆక్రమించి తమ నియంత్రణలోకి తీసుకున్నాయి. దాదాపు మూడేళ్లకు పైగా జరిగిన ఈ యుద్ధంలో 11వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ యుద్ధం సమయంలో కొందరు ఇటలీ దేశస్థులు అత్యంత దారుణాలకు పాల్పడ్డారని తాజాగా పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. వీరు డబ్బులిచ్చి సరాజెవో వీధుల్లో పౌరులను కాల్చి చంపినట్లు పేర్కొన్నాయి. 'స్నైపర్ టూరిజం' పేరుతో జరిగిన ఈ అరాచకాన్ని బోస్నియా సెర్బ్స్ దళాలు వెనకుండి నడిపించాయని తెలిపాయి. ఇటలీకి చెందిన సంపన్నులను సరాజెవో చుట్టూ ఉన్న కొండల ప్రాంతాలకు ఈ దళాలే తరలించాయట. అక్కడ వీరు స్నైపర్ తుపాకులతో అమాయకులను వేటాడి చంపినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఆ సంపన్నులు లక్ష యూరోల వరకు (దాదాపు రూ.కోటి) వరకు చెల్లించారట. మనిషిని బట్టి ఈ వేటకు రేటు నిర్ణయించారని, చిన్నారులైతే ఎక్కువ మొత్తం ఇచ్చేవారని ఆ కథనాలు వెల్లడించాయి. వృద్ధులను ఉచితంగా వేటాడేందుకు దళాలు అనుమతించాయని తెలిపాయి. బోస్నియా యుద్ధం సమయంలో విదేశీయులు స్నైపర్ టూరిజంకు పాల్పడినట్లు గతంలోనే అనేకసార్లు కథనాలు వచ్చాయి. దీంతో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఎజియో గవాజెనీ కొన్నేళ్ల కిందట నివేదిక తయారుచేశారు. అయితే, అందుకు తగిన ఆధారాలు లేకపోవడంతో దాన్ని పక్కనబెట్టారు. ఈ క్రమంలోనే 2022లో స్లోవేనియా దర్శకుడు ఒకరు 'సరాజెవో సఫారీ' పేరుతో డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేశారు. దీన్ని చూసిన అనంతరం ఎజియో గవాజెనీ మళ్లీ తన పరిశోధనలు ప్రారంభించారు. బోస్నియా సెర్బ్ మిలిటరీ అధికారి సహా పలువురి నుంచి వాంగ్మూలాలను సేకరించి వాటి ఆధారాలతో నివేదిక రూపొందించారు. దాన్ని ఇటలీ దర్యాప్తు అధికారులకు సమర్పించారు. ఆయన పెట్టిన కేసు ఆధారంగా తాజాగా దీనిపై మిలాన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ కథనాలు ఇటలీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# ఒడుదొడుకులు ఎదుర్కొని ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..ఆ తర్వాత లాభాల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, శుక్రవారం వెలువడనున్న బిహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీనికితోడు మూడు రోజుల వరుస రాణించిన వేళ మదుపర్లు స్వీకరణకు దిగడంతో సూచీలు స్వల్ప లాభాలకు పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 84,525.89 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,466.51) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఇంట్రాడేలో 84,253.05 వద్ద కనిష్ఠాన్ని తాకింది. తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ 84,919.43 వద్ద గరిష్ఠాన్ని తాకింది. తర్వాత అమ్మకాల ఒత్తిడితో కేవలం 12.16 పాయింట్లు లాభపడి 84,478.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 3.35 పాయింట్ల లాభంతో 25,879.15 వద్ద ముగిసింది.




డాలరుతో రూపాయి మారకం విలువ 88.68గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటెర్నల్, టీఎంసీవీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ట్రెంట్, టాటా స్టీల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.80 డాలర్లు ఉండగా.. బంగారం ఔన్సు 4237 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### తాలిబన్ల ఇలాకాలో.. అమెరికా గ'మ్మత్తు'

# ఆపరేషన్ విఫలం..

అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరాన్ని మళ్లీ స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న హెచ్చరికలకు తాలిబన్ ప్రభుత్వం ఏమాత్రం బెదరడం



లేదు. ఇదేకాదు.. తొలినుంచి వారిని తుడిచిపెట్టాలని చూసిన ఏ దేశానికైనా కొన్నాళ్ల తర్వాత వెనక్కి తగ్గాల్సిన పరిస్థితే వచ్చింది. రష్యా, అమెరికాకు తాలిబన్ల నుంచి అలాంటి అనుభవాలే ఎదురయ్యాయి. వీరితో నేరుగా తలపడటం కంటే ఆర్థికంగా దెబ్బకొట్టడమే సరైందని భావించిన అమెరికా గతంలో 10 ఏళ్లపాటు కోవర్ట్ ప్రోగ్రామ్ నిర్వహించింది. వారి బిలియన్ డాలర్ల హెరాయిన్ వ్యాపారాన్ని ధ్వంసం చేసేందుకు సంకరం చేసిన గసగసాల విత్తనాలను రహస్యంగా రాత్రిపూట వారి పొలాల్లో వెదజల్లింది. అందుకోసం ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ C-130ని ఉపయోగించిందని వాషింగ్టన్ పోస్ట్ కథనం వెల్లడించింది. అఫ్గానిస్థాన్‌లో ఓపియంను పండిస్తోన్న హెల్మండ్, నంగర్హర్ ప్రాంతాల్లో 2004 నుంచి 2015 వరకు అగ్రరాజ్యం ఈ కోవర్ట్ ప్రోగ్రామ్‌ను చేపట్టింది. హెరాయిన్ వ్యాపారంలో నష్టపోయేలా ఉత్పత్తి, సామర్థ్యాన్ని తగ్గిస్తూ పాపీసీడ్స్‌ను సంకరం చేసింది. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకు చెందిన క్రైమ్ అండ్ నార్కొటిక్స్ సెంటర్ ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహించిందని 14 మంది మాజీ అధికారులు ధ్రువీకరించినట్లు ఆ కథనం పేర్కొంది. "సైనికంగా సవాల్ విసురుతోన్న సమస్యకు యుద్ధరంగంలోకి దిగకుండానే పరిష్కరించే ప్రయత్నం ఇది" అని ఓ మాజీ అధికారి దీనిగురించి అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆ సమయంలో ప్రపంచంలో 90 శాతం హెరాయిన్‌ను అఫ్గానిస్థాన్ ఉత్పత్తి చేసింది. దాంతో తాలిబన్లకు నిధులు వచ్చి పడ్డాయి. అందుకే హెరాయిన్‌లో కీలకమైన రసాయనం ఆల్కలైడ్ కంటెంట్‌ను తగ్గించేందుకు ఈ సంకరం చేసిన విత్తనాలను అమెరికా ఉపయోగించింది. రానురాను ఆ మొక్కలు స్థానిక జాతితో కలిసిపోతాయని అంచనా వేసింది. ఈ రహస్య కార్యక్రమం గురించి పెంటగాన్‌లోని కొందరు సీనియర్ అధికారులు, చివరకు అఫ్గాన్‌లోని హమీద్ కర్జాయ్ ప్రభుత్వానికి కూడా తెలియకపోవడం గమనార్హం. ఇక, కార్యక్రమం తాత్కాలిక విజయమే సాధించిందని, స్వల్ప ప్రభావాన్ని మాత్రమే చూపించిందని దాని గురించి తెలిసిన కొందరు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇది గొప్ప ఆలోచనే కానీ.. ఆచరణలో అనుకున్న ఫలితాన్ని మాత్రం పొందలేకపోయిందని పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాదుల దాడి అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 11, 2001లో (9/11) అల్‌ఖైదా జరిపిన మారణహోమంలో సుమారు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు తాలిబన్ల అధీనంలో ఉన్న ప్రాంతాల్లోనే అల్‌ఖైదా తన కార్యకలాపాలు కొనసాగించింది. దీంతో ఆ ఉగ్ర సంస్థను మట్టుపెట్టేందుకు రంగంలోకి దిగిన అమెరికా.. 20 ఏళ్ల పాటు అఫ్గానిస్థాన్‌లో తన సైన్యాన్ని ఉంచింది. తాలిబన్లతో జరిగిన ఒప్పందంతో 2021లో ఆ దేశం నుంచి తన బలగాలను ఉపసంహరించుకుంది. దాంతో రెండు దశాబ్దాల పాటు కొనసాగిన పౌర పాలన పోయి మళ్లీ తాలిబన్లు అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ దాడులకు సూత్రధారి, అల్‌ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్‌ను ఉత్తర పాకిస్థాన్‌లో ఉన్నట్లు గుర్తించిన అమెరికా.. 2011లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి అంతం చేసింది.

# అర్ధరాత్రి ఆధార్ హ్యాకింగ్..

**ఆందోళనలో ఆధార్ సెంటర్స్ ఆపరేటర్లు!**

**సైబర్ నేరగాళ్ల పనేనా..?**

ఆధార్ కేంద్ర ఆపరేటర్లకు లాగిన్ మెయిల్స్ చుక్కలు చూపిస్తున్నాయి. అర్ధరాత్రి దాటాక బయోమెట్రిక్ లాగిన్ చేసినట్లు వరుస మెసేజ్ లు వస్తుండటంతో Aadhaar operators in Telangana report midnight login alerts: బెంబేలెత్తి పోతున్నారు. సాంకేతిక సమస్యతో మెసేజ్ లు వస్తున్నాయా..? ఇంకేమైనా కారణముందా? అని ఆపరేటర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మా ఐడితో వేరే వాళ్ళు ఆధార్ కార్డులలో మార్పులు చేస్తున్నారేమో అని అనుమానం వ్యక్తం చేస్తున్న ఆధార్ సెంటర్ ల ఆపరేటర్లు. ఈ క్రమంలో తమ ఐడిలను ఉగ్రవాదులు ఉపయోగించుకునే అవకాశాలు కూడా ఉన్నాయని ఆపరేటర్లు ఆందోళన చెందుతున్నారు..




ఆధార్ కేంద్రాల ఆపరేటర్ల లాగిన్ ను అర్ధ రాత్రి దాటాక ఓపెన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ-మెయిల్ మెసేజ్‌లు వస్తున్నాయి. తమ వ్యక్తిగత బయోమెట్రిక్ వివరాలతో గుర్తుతెలియని వ్యక్తులు పదుల సార్లు లాగిన్ చేయడానికి ప్రయత్నిస్తూ విఫలమవుతున్నారని ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరివి విజయవంతంగా లాగిన్ చేసినట్లు కూడా ఈ-మెయిల్స్ వస్తున్నాయని అంటున్నారు. దీంతో వారిని హ్యాకింగ్ భయం వెంటాడుతోంది. ఇలాంటి ఘటనలు నిజామాబాద్, హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, మెదక్, నాగర్ కర్నూల్ జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాల్లో కూడా చోటుచేసుకుంటున్నాయి. అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము వరకు 20 నుంచి 100 కు పైగా ఈ-మెయిల్ సందేశాలు వస్తున్నాయి. ఆధార్ కేంద్రాల నిర్వాహకులు లాగిన్ చేసినప్పుడు కొన్ని సార్లు సందేశాలు ఆలస్యంగా వస్తాయి. అవి కూడా ఒక్కసారే వస్తాయి. కానీ ఇప్పుడు అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు పదే పదే వస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంకు ఎకౌంట్లతో పాటు దాదాపుగా అన్నింటికీ ఆధార్ లింక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆపరేటర్ల లాగిన్ లకే మెసేజ్‌లు రావడంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు. మా ఐడి తో వేరే రాష్ట్రానికి కానీ దేశానికి కానీ చెందిన వారికి ఆధార్ కార్డులు జారీ చేస్తే మేము చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అదేవిధంగా ఉగ్రవాదులు కూడా మా ఐడి లతో ఆధార్ కార్డులు పొందే అవకాశం ఉన్నది. అలా ఉగ్రవాదులు ఫేక్ ఐడి తో ఆధార్ లు పొందితే మేము కేసుల పరంగా కూడా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెయిల్స్ సాంకేతిక సమస్య కారణంగా వస్తున్నాయా లేక ఇంకేమైనా కారణముందా అని ఆపరేటర్ లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చెందుతున్నారు. యూఐడీఏఐ అధికారులు చొరవ తీసుకుని దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. హైదరాబాద్ లోని ముఖేశ్ అనే ఆపరేటర్ లాగిన్ ను 6 రోజుల వ్యవధిలో 200 సార్లు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేసినట్లు మెసేజ్ లు వచ్చాయి. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని ఆపరేటర్ శ్రీకాంత్ కు నెల నుంచి ప్రతి రోజు సుమారు 30 వరకు మెసేజ్ లు వస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలానికి చెందిన సిద్దు కు ఒక్క రాత్రి లోనే దాదాపు 31 మెసేజ్ లు వచ్చాయి. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల ఆపరేటర్ జాగం శ్రీనివాసు 15 రోజులుగా మెసేజ్ లు వచ్చాయి. యుఐడిఏఐ అధికారులకు ఆధార్ సెంటర్ ఆపరేటర్లు ఇప్పటికి చాలాసార్లు ఫిర్యాదులు చేసినా గాని ఎలాంటి రెస్పాన్స్ లేదు. మీసేవ కమిషనర్ కూడా యుఐడిఏఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా కానీ ఇంత వరకు కూడా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఇకనైనా మా సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆధార్ సెంటర్ ఆపరేటర్లు వేడుకుంటున్నారు.

# కనిగిరిలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్





**- హాజరైన 6 మండలాల్లోని అధికారులు**

**- ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి**

**- ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాం : శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**

**- వచ్చేవారం కూడా ప్రజా దర్బార్ నిర్వహిస్తామని తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి**

నవంబర్ 14, గాయత్రి వార్తలు :
కనిగిరి పట్టణం లోని అమరావతి గ్రౌండ్ నందు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో కలిసి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఆయా శాఖల అధికారులకు ప్రజల నుండి స్వీకరించిన వినతి పత్రాలను వారికి అందజేసి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ప్రజా దర్బార్ కు ప్రజల నుండి వివిధ సమస్యలపై 150 వినతులు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చేవారం కూడా అధికారులతో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని, అంతిమంగా ప్రజలు సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కనిగిరి టిడిపి మండల అధ్యక్షులు కె. కృష్ణారెడ్డి, టిడిపి వెలిగండ్ల మండల అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, హనుమంతులపాడు మండల అధ్యక్షులు సానికొమ్ము, ఎంపీపీ తిరుపతిరెడ్డి,ద%శీ%తులూరి ప్రకాశం, నారాయణరెడ్డి, డి డి ఓ, మున్సిపల్ కమిషనర్, పామూరు సీ.ఐలు ఆరు మండలాల తాసిల్దారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీహార్‌లో విజయం శ్రీకాళహస్తి బిజెపి కార్యాలయం పండుగ వాతావరణం



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : రంజిత్
బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ%-%ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో శ్రీకాళహస్తి శ్రేణులు అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించాయి. స్థానిక బిజెపి కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకుని "మోదీ%ా% మోదీ", "బీజేపీ జిందాబాద్", "ఎన్డీయే వర్ధిల్లాలి" అంటూ నినాదాలతో హెూరెత్తించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ, "బీహార్ ప్రజలు మోదీజీ నాయకత్వంపై మరోసారి నమ్మకం ఉంచి ఎన్డీయే కూటమికి మహా మెజారిటీ ఇచ్చారు. ప్రజారంజక పాలన, అభివృద్ధి విధానాలే ఈ విజయానికి మూలం. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్నికల సమయంలో కల్లోలాలు సృష్టించినా బీహార్ ప్రజలు బీజేపీ పక్షానే నిలబడ్డారు. 200 పైగా సీట్లతో సాధించిన ఈ భారీ విజయం ఎన్డీఏ ఐక్యతకు నిదర్శనం" అని అన్నారు.అలాగే బీహార్ ప్రజలకు, ఎన్డీయే కూటమి అభ్యర్థులకు మరియు ప్రధాని నరేంద్ర మోదీకి శ్రీకాళహస్తి అసెంబ్లీ తరఫున కోలా ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, సీనియర్ నేతలు చిలకా రంగయ్య, పిల్లారు బతినయ్య, గరికపాటి రమేష్ బాబు, సొట్ట సుకుమార్, ఇమ్మిడిశెట్టి మోహన్, మద్దు వాసు యాదవ్, తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా విజయోత్సవాన్ని జరుపుకున్నారు.

# కనిగిరి గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

నవంబర్ 14, గాయత్రి వార్తలు :
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలను కనిగిరి గ్రంథాలయం నందు ఘనంగా నిర్వహించబడినవి ఈ కార్యక్రమానికి కనిగిరి ఎమ్మార్వో ఎన్ జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు అనంతరం నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ మన మొట్టమొదటి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి భారతదేశంలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి ప్రజలకు ఎంతో మేలు చేశారని ఆయనకి బాలలంటే ఎంతో ఇష్టమని తన పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థిని విద్యార్థులతో ఎక్కువ సమయం గడిపేవారని కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజునే బాలల దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. అనంతరం గ్రంథాలయంలోని పుస్తకాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు గ్రంధాల అభివృద్ధికి నా వంతు టార్పాటు అందిస్థానని తెలిపారు. కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు షేక్ గయాజ్ భాష మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఒక నినాదాన్ని తీసుకొని వచ్చారని బాలలకు స్వేచ్ఛ ఎంతో ఉందని గమనించి అనేక హక్కులను సంస్కరణల ద్వారా తీసుకొని



వచ్చారని గులాబీ పువ్వులు అంటే ఆయనకు ఎంతో మక్కువని అన్నారు కనిగిరి గ్రంథాలయంలో ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులచే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు గ్రంథపాలకులు అహ్మద్ షరీఫ్ గారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఖాజా రెహ్మాన్ 8వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రీట ఫయాజ్ బూత్ ఇంచార్జ్ మస్తాన్ బాబు అఖిల్ షరీఫ్ వలి బడేభాయ్ ఖాదర్ ఖాన్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టబడినది.

# . "ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ: ప్రభుత్వ విద్యా పరిరక్షణే లక్ష్యం"



శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్
తిరుపతి వేదికగా డిసెంబర్ 12, 13,14 తేదీలలో జరగబోయే ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి గురవయ్య పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రపంచ బ్యాంకు, కార్పొరేటీకరణకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని గురవయ్య మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఇందులో భాగమేనన్నారు. ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకవసరమైన పలు తీర్మానాలను మహా సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులు తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన షాకీర్ అలీ

**- ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాల కోసం రూ.90 కోట్లు మంజూరు.**

**- రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది.**

**- చంద్రబాబు దూరదృష్టి, సమానత్వ నిబద్ధత వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతుంది.**

**- ముస్లింలపై చంద్రబాబు చూపిన చిత్తశుద్ధికి ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుంది.**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:

రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి షాకీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని షాకీర్ అలీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 %-%26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో తొంబై కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్, మౌజన్ లకు నెలకు రూ15,000 చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతో పాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్ లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడుకు మరియు నారా లోకేష్ కి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ముస్లిం సమాజం మొత్తం కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రతి అర్హుడి చేతికి సకాలంలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు.



చంద్రబాబు దూర దృష్టి పరిపాలన నైపుణ్యం సమానత్వ నిబద్ధత వల్లే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని మైనారిటీల పథకాలు కొత్త దిశగా సాగుతున్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇమామ్, మౌజ్జిన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

# బాలల దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించిన నారాయణ పాఠశాలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి

శ్రీకాళహస్తి, నవంబర్ 14, గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్





పట్టణంలోని నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం ను బుధవారం ఘనంగా నిర్వహించారు. పండుగ వేడుకలు ఉదయం నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం ద్వారా మొదలయ్యాయి. చిల్డ్రన్స్ డే ప్రయోజనం, నెహ్రూ పిల్లల పట్ల చూపిన ప్రేమను విద్యార్థులకు గుర్తు చేస్తూ ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాఠశాలలో నిర్వహించిన చామ్స్ లెర్నింగ్ అసెంబ్లీ, స్కూల్ గేమ్స్, వివిధ పరీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, చిన్ననాటి సందేశాలతో కూడిన స్కిట్స్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ,"పిల్లలు దేశ భవిష్యత్తు. నెహ్రూజీ పిల్లలను దేశం యొక్క శక్తిగా భావించారు. ఆయన ఆలోచనలను నేటి పిల్లలు తెలుసుకోవాలి. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాల్లోనూ పాల్గొనేందుకు విద్యార్థులను మా పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, కిరణ్, చూడమని, కేదార్,చందన,సురేష్, లత, దేశాయ్య తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అంతటా చిన్నారుల నవ్వులతో బాలల దినోత్సవం సందడి నిండిపోయింది.

# శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నవంబర్ 14, గాయత్రి వార్తలు :
శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో చిన్నారులు గులాబీ పూలను నెహ్రూ చిత్రపటానికి సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆదర్శాలు,నేటి తరానికి అనుసరణీయమని విద్యానికేతన్ కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర రావు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైకం శ్రీవిద్య మాట్లాడుతూ నెహ్రూ సామాజిక స్పృహ,త్యాగనిరతి నేటి బాలలకు ఆదర్శనీయమని చెప్పారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



# బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు.



**నవంబర్ 14, గాయత్రి వార్తలు :** కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు నందు బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందస్తుగా మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలమాలవేసి,ఆయన ఆధునిక సాంకేతిక భావాలను,పిల్లల పట్ల ఆయనకు గల ప్రేమను స్మరించుకోవడం జరిగింది.అనంతరం బాల,బాలికలు నృత్య ప్రదర్శనలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా అలరించారు. యాజమాన్య సిబ్బంది విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి,స్వీట్స్ పంచిపెట్టి,బహుమతులు అందజేసారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు గారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నవంబర్ 14న జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటారని నేడు పిల్లలందరికీ ప్రత్యేకమైన రోజు అన్నారు.పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణ నైతిక విలువలు కలిగి చదువులోనే ఆనందాన్ని వెతుకుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు





**నవంబర్ 14, గాయత్రి వార్తలు :** మండలంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల,గవదగట్లవారిపాలెం లో బాలల దినోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భం గా విద్యార్థులు పాటలు, నృత్యాలు, క్విజ్, డ్రాయింగ్, గేమ్స్ వంటి అనేక పోటీల్లో చురుకుగా పాల్గొన్నారు. విజేతలకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక బహుమతులు అందజేశారు అనంతరం పిల్లలకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి విద్యతో పాటు నైతిక విలువలు కూడా ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ"పిల్లలు దేశ భవిష్యత్తు. మీరు ఎలాంటి మార్గంలో నడుస్తారో, రేపటి సమాజం కూడా అదే దారిలో నడుస్తుంది. విద్య అంటే కేవలం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాదుబీ క్రమశిక్షణ, నైతికత, పరస్పర గౌరవం కూడా అంతే ముఖ్యమైనవి. మీరు చిన్నప్పుడే మంచి అలవాట్లు అలవరచుకుంటే, పెద్దయ్యాక ఏ విఘ్నం వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటారు.మీరు మీ లక్ష్యాలను పెద్దగా పెట్టుకోండి. చిన్న ప్రయత్నం కూడా మీ భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక పెద్ద అడుగు అవుతుంది. గురువుల మాట వినండి, తల్లిదండ్రులను గౌరవించండి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సంకల్పించండి" అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.

# వైసీపీ ప్రభుత్వం లోనే ఎస్సీలకు సంక్షేమ సుపరిపాలన అందింది







**నవంబర్ 14, గాయత్రి వార్తలు :** గత వైసీపీ ప్రభుత్వం లోనే యసి,ఎస్టీ,మైనార్టీ ప్రజలకు సంక్షేమ పాలన అనిందని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లడంలో కొంతమేర నాటి వైసిపి ప్రభుత్వం విఫలం అవడం జరిగిందని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ప్రకాశం జిల్లా ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశంలో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం ఆధ్వర్యంలో కనిగిరి ఎస్సీ సెల్ నాయకులు ఒంగోలు తరలివచ్చారు ఈ సందర్భంగా రాష్ట్ర యసి, సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టివిఆర్ సుధాకర్ బాబు అందించిన సందేశాన్ని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు చేరవేసేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు అలానే రాష్టంలో సంక్షేమ సుపరిపాలన తిరిగి కొనసాగాలంటే రాష్ట్రంలో తిరిగి జగన్ అన్న ముఖ్యమంత్రి కావాలని అన్నారు కనిగిరి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు వైసీపీ శ్రేణులు అహర్నిశలు పాటుపడతున్నాయని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తాతపూడి నాని, గోన జేమ్స్, మహిళ నాయకురాలు ఐముళ్ళ నాగమణి, పాపబత్తిని నాగేశ్వరావు,రామచంద్రపు ఐజాక్, కుమ్మరి కుంట బాబు, జి బాలనారాయణ, బాలసాని యెహెూషువ జుటికే దేవసహాయం, గూడూరి విజయరాజు, వరమ్మ, సుస్మిత, కత్తి మరియ దాసు, కత్తి లాజరు, కత్తి అశోక్, మాణిక్యరావు, ముద్ద చందు, తదితరులు పాల్గొన్నారు

# బాలల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు

**నవంబర్ 14, గాయత్రి వార్తలు :** కందుకూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునకు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో న్యాయవాదులు పోకూరి కోటయ్య, పండిట్ సంపత్, ముప్పవరకు కిషోర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాలల హక్కులు గురించి, భారత రాజ్యాంగంలో బాల బాలికలకు పొందుపరిచిన చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయవాది సంపత్ కుమార్ మౌనంగానే ఎదగమని పాడిన పాట పిల్లల్లో ఉత్సాహాన్ని నింపింది.



## పలు గ్రామాలలో ఆయిల్ ఫామ్ పై అవగాహన కార్యక్రమం ఉద్యాన అధికారులు



**నవంబర్ 14, గాయత్రి వార్తలు :** మండలంలోని ఓగూరు ఆర్ ఎస్ కె మరియు కొండముడుసుపాలెం ఆర్.ఎస్.కె నందు శుక్రవారం ఆయిల్ పామ్ అవగాహన కార్యక్రమం జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనగా ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత ,కంపెనీ చట్టబద్ధత,మొక్కలు ఎంపిక విధానం, ఎరువుల యాజమాన్యం, దిగుబడి వివరములను కంపెనీ ఎం.డి హరీష్ , రైతులకు తెలియజేశారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నాణ్యమైన మొక్కలను రైతులకు సాగు కొరకు అందజేస్తారు. 4వ సంవత్సరం నుండి దిగుబడి వస్తుంది, కలెక్షన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు చేస్తామని తెలియజేశారు. జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుకు నాలుగు సంవత్సరాల పాటు రాతి ప్రభుత్వం అందజేస్తుందని, నాలుగు సంవత్సరాలు కలిపి ఒక హెక్టారుకు 71 వేలు రూపాయల రాయితీ, అనగా మొక్కలు కొనుగోలుకు 29,000 ప్లస్ అంతర సేద్యం అంతర పంట సాగుకు 42000(71000) రూపాయల అందిస్తున్నారని తెలియజేశారు. కనుక రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యాన అధికారి బి. జ్యోతి నిర్వహించగా రైతులు, ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

## 16వ తేదీన శాసనసభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం




**నవంబర్ 14, గాయత్రి వార్తలు :** జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ సౌజన్యంతో ఎమ్మెల్యే డా.ముక్క ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 16న కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. హీరో కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, 10th, Inter, Degree, B.Tech విద్యార్హత కలిగిన వారికి జీతం రూ.22000 లు వరకు ఉంటుందన్నారు.శ్రీ సిటీ, నెల్లూరు జిల్లా లో జాబ్ చేయవలసి ఉంటుందని, 18 నుండి 28 సంవత్సరాల మహిళలు, 18నుండి 26 సంవత్సరాల పురుషులు ఈ జాబ్ కు అర్హులన్నారు. ఎంపికైన వారికి కంపెనీలో భోజనం, రవాణా సౌకర్యం ఉచితం ఉంటుందన్నారు.వివరాలకు 7032088330, 9502382204, 08402-27 27 27, 7382601555 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు గ్రామంలో విషాదం

– ప్రహరీ గోడ కూలి ఇద్దరు మృతి ఒకరి పరిస్థితి విషమం



**నవంబర్ 14, గాయత్రి వార్తలు :** పెనుగంచిప్రోలు మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలో పెనువి షాదం అలుముకుంది రోజు లాగానే గ్రామంలో ఉన్న కొంతమంది రోడ్డు మీదకు వచ్చి కూర్చొని ముచ్చట ఆడుతున్నారు కానీ ఆ ముచ్చటే వారి పాలిట యమపాశంగా తయారయింది సంఘటన జరిగిన రోజుకు ముందు సైడ్ కాలవ కోసం అధిక లోతులో గుంట తీసి వదిలేశారు గోడ భీమ్ కింద వరకు తీసి ఉండడం చేత పారి గోడ రోడ్డు మీదకు ఒరిగి ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరి ఒకరు మార్గం మధ్యలో మృతి చెందారు మరి ఒకరికి పరిస్థితి విషమంగా ఉన్నది మృతుల వివరాలు కలపాల స్వరాజ్యం 60 ఆకుల యేసు 50 ఘటన స్థలాన్ని సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై అర్జున్ ఎంఆర్ఓ శాంతిలక్ష్మి ఎండిఓ శీను పరిశీలించారు